నేటి బాలలే..రేపటి పౌరులు

నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

• ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, నవంబర్14 : నేటి బాలలే.. రేపటి పౌరులని ఎమ్మెల్యే కృష్ణమో హన్‌రెడ్డి తెలిపారు. బాలల దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, వైస్ చైర్మన్ శ్రీకాం త్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాసులు, నర హరిగౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

గద్వాల అర్బన్, నవంబర్ 14 : నియోజకవర్గంలోని 140 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

కుర్వల అభ్యున్నతికి కృషి చేయాలి

కర్నూల్ ఎంపీ నాగరాజును కలిసిన పత్తి యుగంధర్

అయిజ, నవంబర్ 14 : తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లోని కుర్వల అభ్యున్నతికి కృషి చేయాలని ఏపీలోని కర్నూల్ ఎంపీ నాగరాజును అయిజ పత్తి అసోసియేషన్ నేత కుర్వ యుగంధర్ కోరారు. గురువారం కర్నూల్ పట్టణంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఎంపీని మర్యాద పూర్వకంగా కలిశారు. తెలుగు రాష్ట్రాల్లోని కుర్వలు ఆర్థికంగా, సామా జికంగా, రాజకీయంగా ఎదుగుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అందించే దకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు యుగం ధర్ తెలిపారు. కార్యక్రమంలో గాండ్ల విజయ్, తేజ గౌడ్ రంగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఏడీఈ విరాళం

అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి
రూ. 25 వేల చెక్కును అందజేస్తున్న ఏడీఈ సయ్యద్ చిన్న మక్బుల్

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 14 : శాంతినగర్ పట్టణంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి అలంపూర్ ఏడీఈ సయ్యద్ చిన్న మక్బూల్ రూ. 25 వేలు విరాళం అందించారు. గురువారం అలంపూర్ చౌరస్తాలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో అయ్యప్ప స్వామి భక్తులకు రూ. 25వేల చెక్కును ఏడీఈ అందజేశారు. కుల మతాలకు అతీతంగా ఆల య నిర్మాణానికి సహకరించిన ఏడీఈ పలువురికి ఆదర్శంగా నిలిచాడని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్‌రావు, ఉమా మహేశ్వర యాదవ్, వీరేశ్‌గౌడ్, గజేందర్, రమేశ్, యుగంధర్ గౌడ్, తరుణ్, నరేశ్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రాపర్టీ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

• ఎస్పీ తోట శ్రీనివాస రావు

గద్వాల అర్బన్, నవంబర్ 14 : ప్రాపర్టీ నేరాలపై దృష్టి సారించి సాక్ష్యాధారాలను సేకరించి త్వరగా కేసులను ఛేదించాలని ఎస్పీ శ్రీనివాసరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలో ప్రాపర్టీ నేరాలు జరగకుండా వాటి నియంత్రణకు తీసుకోవా ల్సిన చర్యలపై గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రాపర్టీ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను త్వరగా ఛేదించాలని సూచించారు. గతంలో ప్రాపర్టీ నేరాలు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో తరుచూ ప్రాపర్టీ నేరాలు జరిగే ప్రాంతాలను ఎంపిక చేసి అక్కడ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. అలాగే ఆయా ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, అనుమానం ఉన్న వాహనాలను తనిఖీ నిర్వహించాలని సూచించారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా ఆయా దుకాణాలు, వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేటట్లు వారికి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో ప్రాపర్టీ నేరాలు జరుగకుండా పక డ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమీక్షలో డీఎస్పీ సత్యనారాయణ, గద్వాల సీఐ శ్రీనివాస్, అలంపూర్ సీఐ రవిబాబు, ఎస్బీ సీఐ నా గేశ్వర్‌రెడ్డి, గద్వాల టౌన్ ఎస్సై కల్యాణ్ కుమార్, గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్, సీసీఎస్ ఎస్సైలు విజయ్ కుమార్, రజిత ఉన్నారు.

CITATION
IN THE COURT OF HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE AT: RAICHUR
O.S. No: 256/2022
Parvathi & Another // Vs // Nagappa & Others
To,
DEFENDANT NO: 3
Timmappa S/o: Rangappa Age: 82 Years, Occ: Agriculture R/o: Amarchinta Village, Atmakur Mandal, Mehaboobnagar District (Old), Nagarkurnool, Wanaparthi District (New), Talangana State.
Whereas, the Plaintiffs have filed the above suit for Partition and Separate Possession and declaration in respect of suit properties against the defendants.
WHEREAS, the notice to the Defendant No: 3 is hereby summoned to appear in this court in person or duly authorized person or by a pleader on **28-11-2024** at 11:00 AM to answer the claim and are directed to produce on that day all the documents upon which you intended to rely and support of your defence and in default of your appearance on the above said date the petition will be heard and determined in your absence as Ex-parte.
Give under my hand and seal of the court on this 11th day of October 2024
Through
//By Order of the Court//
Smt. Sharada Patil
Advocate Raichur.
Sd/- Chief Ministerial Officer
Pri. SR. Civil Judge Court, Raichur

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పాస్‌పోర్టు పోయినది
నేను **సవారి అంజన్న** S/o **సవారి దాసప్ప**, వయస్సు 48, నివాసం: H.No: - 1- 71 కాజీపూర్ గ్రామము, కోయిలకొండ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా. నా యొక్క Passport No:- **A5289712**, తేది: 10-10-2024 రోజున మా ఇంటి నుండి జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది ఎంతకు వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది సెల్ నెంబర్ కి సంప్రదించండి
9492169249

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

వనపర్తిని ఆరోగ్యవంతమైన జిల్లాగా మార్చాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ) : పుట్టిన బిడ్డకు సమయానుసారంగా టీకాలు వేయించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కనీస వ్యాయామం, పరిమిత భోజనం, ముందస్తు జాగ్రత్తలు పాటించి మధుమేహం రాకుండా రక్షణ పొందాలని కలెక్టర్ చెప్పారు. బాలల దినోత్సవం, ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నర్సింగాయిపల్లి వద్ద ఉన్న మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య, ఆరోగ్య, జిల్లా సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. పుట్టిన బిడ్డకు టీకాలు ఎంత అవసరం, వాటిని నిర్లక్ష్యం చేస్తే ఎంతటి అనర్థాలు జరుగుతాయో అనేది వైద్య కళాశాల విద్యార్థులు నాటిక ద్వారా పిల్లల తల్లులకు వివరించారు. చిన్న పిల్లల ద్వారా కలెక్టర్ కేక్ కట్ చేయించి వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశం పోలియో రహిత దేశంగా అవతరించినందుకు ప్రతి ఒక్కరం గర్వంగా చెప్పుకుంటున్నామని, అందుకు ప్రధాన కారణం పోలియో చు క్కల కార్యక్రమాన్ని దేశంలో విజయవంతం చేయడమేనన్నారు. నిమోనియా నివార ణకు వాడే టీకా ఖరీదైనప్పకీ పీహెచ్‌సీలో పిల్లలకు టీకా ఉచితంగా ఇస్తున్నట్లు గుర్తు చేశారు. దేశంలో రోజురో జుకు మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరు గుతుందని, ప్రపంచంలోనే మధుమేహం వ్యాధిగ్రస్తుల స్థానంలో భారతదేశం 2స్థానం, దేశంలో తెలంగాణ 3వ స్థానంలో ఉందని కలెక్టర్ ఆందో ళన వ్యక్తం చేశారు. జిల్లాలో 30 ఏండ్లు దాటిన వారందరికీ మధుమేహ పరీక్షలు నిర్వ హించి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఊపిరితిత్తుల వ్యాధిపై అవగా హనకు సంబం ధించిన పోస్టర్‌ను వైద్య సిబ్బందితో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ జిల్లా దవాఖాన సందర్శించి మధుమేహ పరీక్షలు చే యించుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఎంహెచ్‌వో శ్రీనివాస్, సూపరిం టెండ్ రంగారావు, సంక్షేమ అధికారిణి లక్ష్మమ్మ, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, రాంచందర్ రావు, పరిమళ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇల్లు సర్వే పరిధిలోకి రావాలి

సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లను పర్య వేక్షించాల్సిన బాధ్యత సూప ర్‌వైజర్‌లదేనని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రతి సూపర్‌వైజర్ పది సర్వే ఫారాలు తప్పకుండా వెరిఫై చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో సమగ్ర ఇంటింటి సర్వేపై తాసీల్దార్లతో వీసీ నిర్వ హించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సర్వేలో సూపర్‌వైజర్ల పర్యవేక్షణ జరి గి ప్రతి ఫారంపై సంతకం చేయాలన్నారు. కొత్త కాల నీలు ఉంటే వాటికి కూడా ఎన్యుమరేటర్ బ్లాక్ నెంబర్ ఇచ్చి అక్కడ కూడా సర్వే చేయాలన్నారు. సర్వేలో భాగంగా ప్రతి ఇల్లు కవర్ చేయాలని, ఈనెల 26వ తేదీలోపు సర్వే పూర్తి కావడమే లక్ష్యంగా పనిచే యాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే ఫారంలో ఎలాంటి తప్పులు లేకుండా ఉండేలా జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జెడ్పీ సీఈవో యాదయ్య ఉన్నారు.

పనులు పూర్తయిన స్కూళ్లకు బిల్లులు చెల్లించాలి

అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడుల్లో పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులు త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవా లని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్ట రేట్‌లోని హాల్‌లో పంచాయతీరాజ్ శాఖ,ఈడ బ్ల్యూఐడీసీ అధికారులతో గురువారం సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఇప్పటికే మంజూ రైన మరుగుదొడ్లు వేగంగా నిర్మాణం చేయాలన్నారు. ఈడ బ్ల్యూఐడీసీకి కేటా యించిన 19 మరుదొడ్ల పనులు ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోక పోవ డానికి కార ణమేం టని కలెక్టర్ ప్రశ్నించారు. సెప్టెంబర్‌లో వచ్చిన వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులకు పంచాయ తీ రాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో వేగంగా మరమ్మ తులు పూర్తి చేసి యూసీ అందజేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్ల మరమ్మ తుల విషయంలో అలసత్వం వహిం చొద్దని సూచించారు. సమా వేశంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వా హక ఇంజినీర్ మల్లయ్య, ప్రణా ళిక అధికారి భూపాల్‌రెడ్డి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

చిన్నారులతో కేక్ కట్ చేయిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

టెట్‌కు ఉచిత శిక్షణ

వనపర్తి టౌన్, నవంబర్ 14: ఈనెల 18వ తేదీన నుంచి నుంచి 50రో జుల పాటు జయశంకర్ అకాడమీ ఆధ్వర్యంలో టెట్‌కు ఉచిత శిక్షణను నిర్వ హిస్తున్నట్లు అకాడమి నిర్వాహకులు విజయమోహన్, కల్యాణ్ గురువారం ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందాలనుకునే వారు ఈనెల 15నుంచి 19వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అనుభజ్ఞులైన అధ్యాపకులతో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. వివరాలకు 9849272349, 80742 60130 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

బాలలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి

కలెక్టర్ సంతోష్‌కు కేక్ తినిపిస్తున్న చిన్నారి, చిత్రంలో న్యాయసేవా సంస్థ కార్యదర్శి గంటా కవితాదేవి

• కలెక్టర్ సంతోష్

గద్వాల/గద్వాల టౌన్ నవంబర్ 14 : బాలలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని బాలసదనంలో స్త్రీశిశుసం క్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి గంటా కవి తాదేవితో కలిసి కలెక్టర్ సంతోష్ ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. ముందుగా జవ హర్‌లాల్ నెహ్రూ చిత్రప టానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల అభ్యాసం వారి సమగ్ర అభివృద్ధికి బాలసదన్ మంచి గుణాత్మక విద్యతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహి స్తోందన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులు అని బాగా చదివి జీవితంతో ఉన్నత స్థాయికి చేరు కోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితాదేవి మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరు కోవాలన్నారు. అనంతరం బాలల దినోత్సవంలో భాగంగా ఈనెల 8 నుంచి 14వతేదీ వరకు నిర్వ హించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన పిల్లలకు కలెక్టర్, న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మెమొంటోలు, స్కూల్ బ్యాగ్‌లు అందజేశారు. అనంతరం వారు పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సుధారాణి, సహదేవులు, శైలజ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పొరపాట్లకు తావు లేకుండా గ్రూప్-3 పరీక్ష నిర్వహించాలి

గద్వాల, నవంబర్ 14 : గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వ హించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్ట రేట్‌లో ఈ నెల 17,18 తేదీల్లో నిర్వహించే గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరు కోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్‌లోకి అనుమతి ఉండదన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఐడీ కార్డు కచ్చితంగా తీసుకరావాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, చేతిగడియారాలు తీసుక రావద్దని సూచించారు. జిల్లాలో 8,570మంది అభ్యర్థులకు గాను 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు నిర్వ హణకు 25మంది సీఎ స్లను, డిపార్ట్‌మెంట్ అధికారులను, ఐదుగురు రూట్ అధికారులు, ఐదుగురు ఫ్లయింగ్‌స్క్వాడ్స్, 64మంది ఐడింటిఫికేషన్ అధికారులను నియ మించినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సర ఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడపాలని ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని నియ మించాలని ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, రీజినల్ కోఆర్డినేటర్ రామ్మోహన్ పాల్గొన్నారు.

కార్మిక శాఖలో పేర్లను నమోదు చేసుకోవాలి

గద్వాల, నవంబర్ 14 : భవన నిర్మా ణాలకు సంబంధిత అన్ని ఇంజినీరింగ్ శాఖలు తమ పేర్లను కార్మికశాఖలో నమోదు చేసు కోవాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. కలెక్టరేట్‌లో భవన, ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమంపై గురువారం జిల్లా స్థాయి అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవననిర్మాణాలకు సంబంధించి అన్ని ఇంజినీరింగ్ శాఖలు కార్మికశాఖలో తమ పేర్లు నమోదు చేసు కోవాలన్నారు. కార్మిక చట్టం ప్రకారం భవన, ఇతర నిర్మా ణాలు జరు గుతున్నప్పుడు వాటి నిర్మా ణానికి అయ్యే వ్యయం విలువలో ఒక శాతం సెస్ వసూలు చేసి కార్మిక శాఖకు చెల్లించాలని సూచించారు. నిర్మా ణాలకు అనుమతులు ఇచ్చే అధికా రులు ఒక శాతం లేబర్ సెస్ వసూలు చేసి కార్మిక సంక్షేమ బోర్డుకు జమ చేయాలని ఆదేశించారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు కార్మికశాఖలో రూ.110 చెల్లించి తమ పేరు నమోదు చేసుకుంటే అనేక ప్రయోజనాలు పొందే అవకాశం ఉందన్నారు. జిల్లా అధికారులు వారి వారి శాఖల్లో నిర్మాణ పనులు జరిగినప్పుడు పని ప్రదేశాలను పరి శీలించి కార్మికులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో సహాయ కార్మిక కమిషనర్ మహేశ్ అధికారులు శ్యాంసుందర్, కాంతమ్మ, ప్రగతి, కుర్మన్న, పుష్పమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మదనాపురం, నవంబర్ 14: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ముమ్మళ్లపల్లి ఎన్‌హెచ్44పై చోటు చేసుకున్నది. ఎస్సై మంజునాథ్ రెడ్డి కథనం ప్రకారం కొత్తకోట మండలం అమడ బకుల గ్రామానికి చెందిన మందడి శివకుమార్ (35) బుధవారం రాత్రి బైక్‌పై పెబ్బేరు నుంచి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో ముమ్మళ్లపల్లి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతదేహంపై నుంచి వాహనాలు వెళ్లడంతో శరీర భాగాలు చెల్లాచెదురుగా పడ్డాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మంజునా థ్‌రెడ్డి తెలిపారు.

వడ్లను ఎప్పుడు కొనుగోలు చేస్తారు..?

ధరూరు, నవంబర్ 14 : రైతులు కల్లాలలో వడ్లు రాశులుగా పోస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి కండ్లు కనిపిం చడం లేదా అని నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బస్టాండ్ గాండ్ల మైదానంలో రైతులు పోసిన వడ్ల కుప్పలను గురువారం వారు పరి శీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల వడ్లు ఎప్పుడు కొంటుంది, రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఎప్పుడు ఇస్తారు అని తీవ్ర స్థాయిలో విరు చుకుపడ్డారు. కార్యక్రమంలో ఎన్‌హె చ్‌పీఎస్ మండల నాయకులు అంజనేయులు, మల్దకల్, కృష్ణ,వెంకటేశ్, అయ్యప్ప, వీరేశ్ పాల్గొన్నారు.

కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గట్టు, నవంబర్ 14 : చిన్నోనిప ల్లిలో పునరావాస కేంద్రంలో నకిలీ పట్టాలు సృష్టించి ప్లాట్లను కబ్జా చేసిన జయరా ములు గౌడ్‌పై చర్యలు తీసు కోవాలని గౌడ కులస్తులు తాసీల్దార్ సరి తారాణికి గురువారం ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. జయరాములు గౌడ్ కుటుంబ సభ్యులకు ఇది వరకే ప్లాట్లను ఇచ్చారన్నారు. కాగా జయరాములు గౌడ్ గౌడ కులస్తులకు సంబంధించి మిగిలిన మూడు ప్లాట్లలో మట్టి పోయించి అక్రమంగా కబ్జా చేసుకున్నారని ఆరోపించారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని గౌడ్ కులస్తులు వెంకన్న గౌడ్, శివన్నగౌడ్, నర్సింహులు గౌడ్, రాంచంద్రగౌడ్, ఈరన్నగౌడ్, బడేసాబ్‌గౌడ్, నాగప్పగౌడ్ తాసీల్దార్‌ను కోరారు. ఇదిలావుండగా పునరావాస కేంద్రంలో శుక్రవారం ఘర్షణ చోటుచేసుకుంది. 60, 90,91 నెంబర్‌గల ప్లాట్ల అంచున బండలు పాత డానికి సిద్ధం చేసు కోగా జయరాములు గౌడ్‌బండలను పగల గొట్టడమే కాకుండా తమపై దాడి చేశారని నర్సింహులుగౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

పెంచికలపాడులో చోరీ

గట్టు, నవంబర్ 14 : మండలంలోని పెంచికలపాడులో బుధవారం పట్టపగలే చోరీ జరిగింది. గుండ్రప్పగుడి ప్రాంతంలో నివసించే నర్సింహులు తాయమ్మ పొలానికి కుటుంబసభ్యులందరితో కలిసి వెళ్లారు. ఈ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి రెండు తులాల బంగారం, రూ.10వేల నగదులను అపహరించుకున్నారు. ఈ ఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలి

• బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు

గట్టు, నవంబర్ 14 : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు అన్నారు. మండలంలోని తారాపురంలో మారెమ్మ జాతర సందర్భంగా నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంతు మాట్లాడుతూ పల్లెల్లో జాతరలు, ఉర్సులు, దేవరల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నూర్‌పాషా, రామునాయుడు, రాజునాయుడు, భాస్కర్, వెంకటేశ్, తిమ్మప్ప, శివప్ప, వెంకటేశ్, వీరేశ్ పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ ,నవంబర్ 14: జోగులాంబ గద్వాల, వనపర్తి జిలాల్లో ఆయా మండలాలు, వివిధ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో,ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో మాజీ ప్రధాని పండిట్ జవ హర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరిం చుకొని గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చగా విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలాగే ఆయా పాఠశాలలో విద్యార్థుల వ్యాసరచన, ఆట పోటీలు నిర్వ హించారు. పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అంబేద్కర్ యూత్ అసోసి యేషన్ వారు నోట్ బుక్స్ , స్వీట్ మితా యిలు పంపిణీ చేశారు. అయిజ మండలంలోని ఉప్పల క్యాంపు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అయిజ జెడ్పీహె చ్‌ఎస్‌కు చెందిన 1988-89 టెన్త్ బ్యాచ్ పూర్వపు విద్యార్థులు ప్లేట్లు, గ్లాసులు, టై, బెల్టులను అంద జేశారు. రాజోళి పాఠశాలకు నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్య క్షుడు హసన్ 20 ఫ్యాన్లు, 10 ట్యూబ్ లైట్స్, ఒక మైక్‌సెట్, వాటర్ ఫిల్టర్ వితరణ చేశారు.

విత్తన పత్తి రైతులపై దోపిడీని అరికట్టాలి

గట్టు, నవంబర్ 14 : విత్తనపత్తి రైతులపై సీడ్ ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని తుమ్మలచెర్వు శివారులో బోయ గోవిందు రైతు పొలాన్ని ఆయన గురువారం పరిశీలించి మాట్లాడా రు. ఏండ్లుగా సీడ్‌పత్తిని సాగుచేస్తున్న రైతులు అప్పుల బారిన పడుతుంటే ఆర్గనైజర్లు కోట్లకు పడగలెత్తుతున్నారని ఆరోపించారు. సీడ్ పత్తి సాగు నుంచి పంట చేతికొచ్చే వరకు రైతులను అనేక రకాలుగా దోపిడీ చేసే ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వీటిని నివారించ డానికి రైతులతో త్వరలో సమావేశాన్ని ఏర్పాటుచేసి కార్యాచరణ రూపొందించనున్నట్లు రంజిత్ కుమార్ స్పష్టంచేశారు. కార్యక్రమంలో నాయకుడు బుచ్చిబాబు, శ్రీనివాస్‌యాదవ్, ప్రేమ్‌రాజ్, అంజి, పెద్ద నరసింహులు, జంగిలప్ప తదితరులు పాల్గొన్నారు.

'వక్ఫ్ ఆస్తిని అప్పజెప్పాలి'

వనపర్తి టౌన్, నవంబర్ 14 : మహబూబ్ సుబానీ దర్గా ఆస్తిని వక్ఫ్ బోర్డుకు అప్పజెప్పి కాంగ్రెస్ పార్టీ నిజాయితీని చాటు కోవాలని ముస్లిం సంక్షేమ సంఘం యువజన నాయకులు జావెద్, రెహ్మత్, అమీద్ డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ రోడ్ల వెడల్పులో భాగంగా రోడ్డుపై దర్గాను తొలగించే క్రమంలో నల్ల చెరువు కట్టపై స్థలం కేటా యించారని, ఆ స్థలంలో దర్గాను నిర్మించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపా ధ్యక్షుడు చిన్నారెడ్డి తమ తమ అభిప్రాయ బేధాలను పక్కనపెట్టి నల్ల చెరువుపై కేటా యించిన స్థలం అప్పజెప్పాలని కోరారు. సమావేశంలో యువజన సంఘం నాయకులు ఇర్షాద్, మోహిజ్, మన్సుర్, వాజాహత్, రివాజ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండాలి

అలం పుర్ చౌరస్తా, నవంబర్ 14:విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగా హన ఉండాలని న్యాయమూర్తి మిథున్ తేజ అన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి, అలం పుర్ నియోజకవర్గ న్యాయ సేవా ధికార సంస్థ చైర్మన్ మిథున్ తేజ అధ్వర్యంలో అలంపూర్ పట్ట ణంలోని హరిజనవాడ హైస్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో నాయవా దులు సురేశ్‌కుమార్, నారాయణరెడ్డి, నాగరాజుయాదవ్, గజేంద్రరెడ్డి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరను పొందాలి

అలం పుర్ చౌరస్తా, నవంబర్ 14 : పంటలు పండించిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని జిల్లా వ్యవ సాయ సంచాలకులు సక్రియా నాయక్ అన్నారు. ఉండవెల్లి మండలంలోని వరసిద్ధి వినాయక పత్తి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. మొదటగా పత్తి కొను గోలు కేంద్రాన్ని, కేంద్రంలో ఉన్న పత్తిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి కొను గోలు విషయంలో రైతులు నిబం ధనలు పాటించాలన్నారు. ముందుగా రైతులు పంట సాగు చేసినట్లు ధ్రువీకరణ పత్రాన్ని సంబం ధిత వ్యవ సాయ విస్తరణ అధికారుల దగ్గర పొంది, ఏఎంసీ మార్కెట్ యార్డు అలం పుర్ చౌర స్తాలో రసీద్ పొంది పత్తి మిల్లులకు పత్తిని తీసు కొచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని అన్నారు. కౌలు రైతులు కూడా పంట సాగు చేసినట్లు అధికారుల ద్వారా పత్రాలను పొంది పత్తిని తీసు కొచ్చి అమ్ముకోవచ్చని తెలిపారు. కార్య క్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్, సీసీఐ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికావు

• మాజీ ఎమ్మెల్యే చిట్టెం

అమరచింత, నవంబర్ 14 : ఫార్మా బాధిత రైతులకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని, దీంతో ఏడాది గడవకముందే సీఎం రేవంత్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో వ్యతి రేకత మొద లైందన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలి కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇందులో భాగంగానే ప్రజల దృష్టిని మళ్లించేందుకు కులగణన చేపట్టారని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెర వేర్చడం చేతగానిక సీఎం రేవంత్, కాంగ్రెస్ నాయకులు అతని బంధువర్గానికి లాభం చేకూర్చడం కోసం అక్రమంగా పేద రైతుల భూములు గుంజుకొ నేదుకు ఫార్మా కంపెనీ పేరుతో సిద్ధమైతే తిరగబడిన కర్షకులపై అక్రమ కేసులు బనా యించారన్నారు. ఈ రైతులకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని అక్రమ కేసులో ఇరి కించారని ధ్వజ మెత్తారు. అరెస్టు చేసిన నరేందర్‌రెడ్డితోపాటు రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట అమరచింత మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ నాగభూ షణం గౌడ్ బీఆర్‌ఎస్ అధ్య క్షుడు నరసింహులు గౌడ్, నాయకులు సుధాకర్, కుర్మారెడ్డి ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

వనపర్తి టౌన్, నవంబర్ 14: సమాజంలోని ప్రజలందరికి చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి , న్యాయమూర్తి వి.రజిని సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో లీగల్ కౌన్సిల్ సభ్యులు కృష్ణయ్య, హెచ్ఎంలు ఉమాదేవి, శివాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

గోపాల్‌పేట, నవంబర్ 14 : మండల కేంద్రంతోపాటు, తాడిపర్తిలో సింగిల్‌విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాలను గురువారం అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు తనిఖీ చేశారు. కొను గోలు కేంద్రాల్లో మౌలిక సదుపా యాలు, రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిబంధనల మేరకు వరి ధాన్యం కొనుగోలు చేయాలని, తాలు, చెత్త ఉంటే ఇక్కడే ఫ్యాన్ ద్వారా తూర్పు పట్టి తీసు కోవాలని సూచించారు. ధాన్యం తీసుకున్న వివరాలను అదే రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, తద్వారా రైతుల ఖాతాలో డబ్బులు త్వరగా జమ అవుతాయన్నారు. ఆయన వెంట తాసీల్దార్ తిలక్‌కుమార్‌రెడ్డి, ఆర్ఐ యాదయ్య, సింగిల్ విండో సీఈవో రామ్మోహన్ ఐకేపీ, సింగిల్ విండో సిబ్బంది ఉన్నారు.